అర్హతే ప్రామాణికంగా సంక్షేమం



కోట: లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు

కోట: అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు తెలిపారు. మండలంలోని ఊనుగుంటపాళెం సచివాలయం పరిధిలోని ఊనుగుంటపాళెం, రుద్రవరం గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ఎంతమేర లబ్ధి చేకూరిందన్న విషయం వివరిస్తూ బుక్‌లెట్‌ను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. బడుగుబలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. అందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్య కోసం ఎంతో ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ ఎస్ వెంకటరమణయ్య, ఎంపీటీసీ సభ్యుడు మొబీన్, చిట్టేడు సొసైటీ చైర్మన్ ప్రసాద్, గురుస్వామి, పీ శ్రీనివాసులురెడ్డి, వాకాడు సీఐ హరికృష్ణ, ఎంపీడీఓ భవానీ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని సమదృష్టితో చూస్తున్నారు!

గూడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమ దృష్టితో చూస్తున్నారని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో జరుగుతున్న అదనపు భవనాల నిర్మాణ పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలాగే పక్కనే ఉన్న స్టేడియాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి అధికంగా నిధులు మంజూరు చేశారన్నారు. ఆయన వెంట అర్బన్ సీఐ హజరత్‌బాబు, బీ శ్రీనివాసులు, బీ విజయ్‌కుమార్, ఎం సతీష్‌రెడ్డి, మురళి ఉన్నారు.

బాబు ప్రలోభాలకు లొంగిన శ్రీధర్‌రెడ్డి

చంద్రబాబు ప్రలోభాలకు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లొంగిపోయాడని, ఫోన్ ట్యాపింగ్ అంటూ అసత్య ఆరోపణలు చేయడం సరికాదని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు అన్నారు. పట్టణంలోని సొసైటీ కాలనీలోని ఆయన నివాసంలో శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ చేయడం అంటే అంత సులువైన విషయం కాదని, ఆయన టీడీపీ వారి ప్రలోభాలకు లొంగిపోయి, తల్లిలాంటి పార్టీపై అసత్య ఆరోపణలు చేశారన్నారు. టీడీపీలో కోటంరెడ్డి చేరితే, ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తానని కూడా చంద్రబాబు చెప్పి ఉంటాడన్నారు. వైఎస్సార్ సీపీ క్రమశిక్షణకు మారుపేరని, అలాంటి పార్టీపై లేనిపోని అసత్య ఆరోపణలు చేస్తే, అధిష్టానం చూస్తూ ఊరుకోదన్నారు. ఇప్పటికైనా శ్రీధర్‌రెడ్డి బాబు ప్రలోభాలకు లొంగకుండా, జగన్‌మోహన్‌రెడ్డి వద్దకె వెళితే, ఆయన కచ్చింతంగా ఒక అవకాశం ఇస్తారన్నారు. చంద్రబాబు తన నీడను కూడా నమ్మడని, నమ్మినవారిని నట్టేట ముంచే చరిత్ర కూడా బాబు దేనని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణాధ్యక్షుడు బొమిడి శ్రీనివాసులు, బీ విజయ్‌కుమార్, ఓ బాలకృష్ణారెడ్డి, ఎం సతీష్‌రెడ్డి, టీ శ్రీనివాసులు, అజీజ్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే సంక్షేమ పథకాలు



మినమనముడి ఎస్టీ కాలనీలో లబ్ధిదారుకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

దొరవారిసత్రం: రాష్ట్రంలో జగనన్న పాలన వచ్చిన తరువాతే అన్ని వర్గాల ప్రజలు, చేతి వృత్తిదారులు, ముఖ్యంగా మహిళలకు బోలేడు సంక్షేమ పథకాలు అమలు చేసి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందజేశారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. శుక్రవారం తల్లంపాడు సచివాలయం పరిధిలోని మినమనముడి, చందనముడి, ఎగువ మేలుపాక, నేతాజీనగర్ గ్రామాల్లో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి వారికి ప్రభుత్వం నుంచి అందిన పథకాలు గురించి తెలియజేసి ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా? ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు ఏమైనా ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. చిన్న సమస్యలను అక్కడిక్కడే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కాం దిశగా ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో, మెనిఫెస్టోలో లేని పలు సంక్షేమ పథకాలు కూడా సీఎం అమలు చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి కుటుంబంలోని సమస్యలను తెలుసుకునేందుకే ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రసుత్తం అమలవుతున్న పథకాలు అన్నీ కొనసాగలన్నా, మరిన్ని కొత్త సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు రావాలన్నా, రానున్న ఎన్నికల్లో కూడా జగనన్నకే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట చెంగాళమ్మ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఈ శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రమేష్, సర్పంచ్ అరుణ, నాయకులు కృష్ణయ్య, తిరుపలయ్య, బాబురెడ్డి, మధురెడ్డి, సురేష్‌రెడ్డి, మునస్వామినాయుడు, దినేష్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ సింగయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

ముమ్మరంగా ఫాగింగ్

నాయుడుపేటటౌన్: దోమల నివారణకు నాయుడుపేటలోని ప్రధాన వీధుల్లో ముమ్మరంగా ఫా గింగ్ చేస్తున్నారు. కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బందితో రెండురోజులుగా రాత్రి సమయాల్లో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లోని డ్రైనేజి కాలువల్లో కూడా దోమలు నివారించేలా మందు పిచికారీ చేస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

బియ్యం బస్తాల పంపిణీ

దొరవారిసత్రం: నెలబల్లి పరిధిలోని పలు పేద కుటుంబాలకు శ్రీకృష్ణ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. గూడూరు పట్టణ ప్రాంతానికి చెందిన శ్రీనివాసులు, భారతి దంపతుల సహకారంతో బియ్యం బస్తాలు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు.

కుష్టువ్యాధిపై అవగాహన

దొరవారిసత్రం: తల్లంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తొగరాముడి పీహెచ్‌సీ వైద్యాధికారి లిల్లీరాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ వ్యాధి ఎలా ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుంతుంది, దీని లక్షణాలు ఎలా ఉంటాయనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ మోహన్‌రావు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, జెడ్పీటీసీ సభ్యుడు

సైదాపురం: మండలంలోని లింగసముద్రంలో శుక్రవారం ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ యల్లంరాజు వరప్రసాద్‌రాజు, జెడ్పీటీసీ సభ్యుడు చిత్తలూరు పోలయ్య ప్రారంభించారు. రైతులు, ప్రజలకు కంటి పరీక్షలను చేసి, అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేసినట్లు ఫౌండేషన్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ సీపీ అభివృద్ధికి తమ వంతు కృషి చేయనున్నట్లు వెంకటగిరి ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్‌రావు పేర్కొన్నారు. సింగంశెట్టి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం బాలాయపల్లి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలతో కలసి బాలాయపల్లిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

విద్యార్థుల సామర్థ్యాలపై దృష్టి పెట్టండి



మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న ప్రత్యేకాధికారి అనితకుమారి

కలువాయి: ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని అగ్రికల్చరల్ మార్కెటింగ్ ఏడీ, మండల ప్రత్యేకాధికారి పి.అనితకుమారి అన్నారు. కలువాయి నాయీ బ్రాహ్మణ కాలనీ పాఠశాలను ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలు, ప్రగతి, మధ్యాహ్న భోజనం మెనూ అమలు తీరును పరిశీలించారు. అనంతరం కలువాయి ఎమ్మార్సీలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో మనబడి నాడు–నేడు, గృహనిర్మాణ పనులు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సోమ్లానాయక్, ఎంఈఓ బాలకృష్ణారెడ్డి, హౌసింగ్ ఏఈ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఆసియా కప్ ట్రయల్స్‌కు గూడూరు క్రీడాకారుడు



క్రీడాకారుడిని అభినందిస్తున్న ప్రముఖులు

గూడూరు: ఆసియా కప్ ట్రయల్స్‌కు గూడూరు అర్చరీ క్రీడాకారుడు ఎంపికయ్యాడు. అతడిని శుక్రవారం సాయంత్రం అర్జున అర్చరీ అకాడమీలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరుణామయి సంస్థ అధినేత కృష్ణ మాట్లాడుతూ ఇలాంటి ప్రావీణ్యం కలిగిన వారిని తీర్చిదిద్దుతున్న అర్చరీ కోచ్ శివశంకర్ అభినందనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో భానుమూర్తి, ప్రిన్సిపల్ రంగనాథ్ పాల్గొన్నారు.

తాగి వాహనాలు నడిపితే చర్యలు

పెళ్లకూరు: వాహన చోదకులు మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పెళ్లకూరు ఇన్‌చార్జ్ ఎస్‌ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన పెళ్లకూరులో వాహనాలు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ ధరించకపోవడంతో ప్రమాదాల బారిన పడిన ప్పుడు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలి



నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని కలిసిన సింగంశెట్టి భాస్కర్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు

వెంకటగిరి: రానున్న ఎన్నికల్లో సమష్టిగా పని చేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటగిరి ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్‌రావు ఆధ్వర్యంలో బాలాయపల్లి మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు సుమారు 300 మందికి పైగా భారీ ర్యాలీగా వచ్చి, వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో శుక్రవారం ఆయన్ని కలిశారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో రాపూరు మండలం నుంచి నాయకులు, సైదాపురం మండలం నుంచి మన్నవరపు రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, వెంకటగిరి నియోజకవర్గంలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నాయకులు నేదురమల్లిని కలిశారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ మరింత పటిష్టం చేసి, సమన్వయంతో ముందుకెళ్లనున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు చెలికం శంకర్‌రెడ్డి, నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జీ ఢిల్లీబాబు, జిల్లా సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, బాలాయపల్లి మండల నాయకులు బట్టేపాటి మురళీమోహన్‌రెడ్డి, గోపీకృష్ణారెడ్డి, వెందోటి సుప్రజ, హరికృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, వేళ్లసురేంద్ర, సురేంద్రరెడ్డి, చి రంజీవిరెడ్డి, కార్తీక్‌రెడ్డి, కంటిపల్లి మాధవి, చెలికం చిరంజీవిరెడ్డి పాల్గొన్నారు.

పార్టీని వీడాలంటే హుందాగా వెళ్లిపోవచ్చు

వైఎస్సార్‌సీపీని వీడాలనుకుంటే హుందాతనంగా వెళ్లిపోవచ్చని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే ఆనం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైనే విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. అర్హత ఉన్న జర్నలిస్టులకు వెంకటగిరిలో స్థలాలు ఇప్పించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో చర్యలు తీసుకుంటామన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు చెలికం శంకర్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జీ ఢిల్లీబాబు, నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారద, కౌన్సిలర్ వహిద, బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన



రికార్డులు తనిఖీ చేస్తున్న జెడ్పీ సీఈఓ చిరంజీవి

చిల్లకూరు: మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నెల్లూరు జెడ్పీ సీఈఓ చిరంజీవి పలు రికార్డులను పరిశీలించారు. ఇటీవల మండల పరిషత్ నిధుల వినియోగంపై జిల్లా పరిషత్‌కు కొంత మంది ఫిర్యాదులు చేయడంతో స్పందించిన సీఈఓ చిరంజీవి రికార్డులను పరిశీలించారు. అలాగే కొన్ని రికార్డులను తన వెంట తీసుకుని వెళ్లారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వినియోగంలో అవకతవకలకు పాల్పడినట్లు ఫిర్యాదు అందడంతో రికార్డులు తనిఖీ చేసి, ఇప్పటి వరకు చేసిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నామని చెప్పారు. ఆయన వెంట ఎంపీడీఓ విష్ణు చిరంజీవి, కార్యాలయ ఏఓ శ్రీనివాసరావు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు సునీల్, ప్రసన్నలక్ష్మి ఉన్నారు.

రూ.257 వచ్చేలా కొలతలు చూపాలి



ఉపాధి పనులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్

చిల్లకూరు: ఉపాధి హామీ పథకం కూలీలకు కచ్చితంగా రూ.257 వచ్చేలా కొలతలు చూపించాలని తిరుపతి జిల్లా డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ సిబ్బందికి సూచించారు. మండలంలోని బూదనంలో జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. కమ్యూనిటీ పాండ్స్ పనుల్లో నాణ్యతను తనిఖీ చేసి, ఎంత మేర కూలీ వస్తుందని ప్రశ్నించారు. రూ.180 నుంచి రూ.200 వరకు కూలి వస్తుందని చెప్పడంతో సిబ్బందిని పిలిచి కూలీలకు ప్రతి రోజు ప్రభుత్వ నిబంధనల మేరకు కూలి రూ. 257 వచ్చేలా కొలతలు చూపించాలన్నారు. ఆయన వెంట ఏపీఓ గిరి ఉన్నారు.

రోడ్డు పనులకు రూ. 7 కోట్లు మంజూరు



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మాదాసు గంగాధరం

కలువాయి: మండలంలోని మాదన్నగారిపల్లె– వెంకటరెడ్డిపల్లె రోడ్డు మరమ్మతు పనులకు ప్రభుత్వం రూ.7 కోట్లు మంజూరు చేసిందని మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన శుక్రవారం రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు పనులు వేగంగా జరుగుతుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కుల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించాలి



దక్కిలి: అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

దక్కిలి: సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ గోను రాజశేఖర్ తెలిపారు. విధుల్లో ప్రతిభ చూపి, గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డులు అందుకున్న ఎంఈఓ కే వెంకటేశ్వర్లు, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ శరణ, డీ వడ్డిపల్లె సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ వీరయ్య, సంగనపల్లె సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ మహేశ్వరి, డక్కిలి డిజిటల్ అసిస్టెంట్ మునరత్నంను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కరిముల్లా, మండల పరిషత్ సూపరిండింటెంట్ అనురాధ, పీఆర్ ఏఈఈ చంద్రశేఖర్, సీనియర్ సహాయకులు సిరాజ్ ఉద్దీన్ ఖాదిరి, ఈఓపీఆర్డీ వెంకటాద్రి పాల్గొన్నారు.

కోఆప్షన్ సభ్యుడి ఎన్నిక ప్రశాంతం



కోఆప్షన్ సభ్యుడికి నియామక పత్రం అందజేస్తున్న అధికారులు

చిల్లకూరు: మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడి ఎంపిక శుక్రవారం ప్రశాంతంగా సాగింది. మండల పరిషత్ కార్యాలయంలో సభ్యుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రత్యేక అధికారిగా చైతన్యకుమార్ వ్యవహరిస్తూ కోఆప్షన్ సభ్యుడి ఎన్నికలు జరిపారు. అనంతరం ఎన్నికల ప్రత్యేక అధికారిగా చైతన్యకుమార్ మాట్లాడుతూ కోఆప్షన్ సభ్యుడు అమీర్‌బాషా మరణించడంతో ప్రభుత్వం మరో సభ్యుడ్ని ఎన్నుకోవడానికి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఈ క్రమంలో ఎంపీటీసీ సభ్యులందరికీ నోటీసులు జారీ చేయగా కోఆప్షన్ సభ్యుడి ఎన్నికకు నామినేషన్లు స్వీకరించామన్నారు. ఏరూరుకు చెందిన పఠాన్ హబూబీ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారని చెప్పారు. ఈ ఎన్నికకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా 12 మంది ఎంపీటీసీ సభ్యులకుగాను ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు అనారోగ్య కారణాలతో హాజరు కాలేక పోతున్నామని సమాచారం ఇచ్చారని తెలిపారు. హాజరైన పదిమంది సభ్యులు ఏకగ్రీవంగా చేతులు ఎత్తి ఆమోదం తెలిపారని అన్నారు. దీంతో పఠాన్ హబూబీతో ప్రమాణం చేయించి నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విష్ణుచిరంజీవి, ఎంపీపీ తుపాకుల వెంకటరమణమ్మ, వైస్ ఎంపీపీలు వేమారెడ్డి కుమారస్వామిరెడ్డి, పోలుబోయిన చెంగయ్య, జెడ్పీటీసీ సభ్యుడు మన్నెం శీనయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో కోట విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

కోట: రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కోట బీసీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ నారాయణరావు శుక్రవారం తెలిపారు. రాష్ట్రస్థాయిలో గురుకుల పాఠశాలల క్రీడాపోటీలు జనవరి 29 నుంచి మూడు రోజుల పాటు సింహాచలంలో జరిగాయి. ఈ పోటీల్లో కోట బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు క్యారమ్స్‌లో ప్రథమ స్థానం, వాలీబాల్, కబడ్డీలో ద్వితీయస్థానంతోపాటు వి.మణికంఠ కుమార్ ట్రిపుల్‌జంప్‌లో మొదటిస్థానం, 800 మీటర్స్ రన్నింగ్‌లో మూడో స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. క్రీడాపోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాలలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రాథమిక విద్య అందించాలి



చిన్నారుల బరువులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ సురేష్‌బాబు

పెళ్లకూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పౌష్టికాహారంతోపాటు ఆంగ్లమాధ్యమంలో ప్రాథమిక విద్యను అందించాలని ఎంపీడీఓ సురేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం దిగువచావలిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పిల్లలు, బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఆయన పరిశీలించి, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం పిల్లలందరికీ పాలు, గుడ్లు, బాలామృతం తదితర పౌష్టికాహారం అందించాలన్నారు. ఆయన వెంట కార్యదర్శి శ్రీహరి, అంగన్‌వాడీ వర్కర్ శ్రీపతి రాజేశ్వరి, మహిళా పోలీస్ సుజాత, వెల్ఫేర్ అసిస్టెంట్ పాండురంగయ్య ఉన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురి మృతి

కలువాయి: వేర్వేరు చోట్ల కాలువల్లో పడి ముగ్గురు మృతి చెందారు. దక్షిణ కాలువలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన కలువాయి మండలంలో శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం మేరకు.. చేజర్ల మండలం ఆదూరుపల్లెకు చెందిన పీర్ల అశోక్, సుజాత దంపతులు కలువాయిలో టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్నారు. వారి కుమారుడైన పీర్ల ప్రవీణ్ కుమార్ (22) ఇంజినీరింగ్ చదువుతున్నాడు. గురువారం ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రవీణ్ ఎంతకూ ఇంటికి రాకపోవడంతో పోలీసులకు సమాచారం అందించి, వెతకడం ప్రారంభించారు. రామన్నగారిపల్లె రోడ్డులో దక్షిణ కాలువ ఒడ్డున ప్రవీణ్ బైక్, సెల్‌ఫోన్ లభించడంతో కాలువ వెంబడి గాలించారు. దక్షిణ కాలువ దిగువన రిజర్వాయర్‌గా ఉన్న యదనపర్తి చెరువులో శుక్రవారం ప్రవీణ్ మృతదేహాన్ని కనుగొన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉప్పు కాలువలో పడి మత్స్యకారుడు..

వాకాడు: ఉప్పు కాలువలో పడి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కొండూరు పాళెం సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన దక్షాది చిన్నయ్య (51) చేపల వేటతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఉదయం బోటుపై ఉప్పు కాలలో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు బోటు నుంచి కాలువలో పడిపోయాడు. ఇది గమనించిన మత్స్యకారులు, గజ ఈతగాళ్లు కాలువలో గాలించి శవాన్ని వెలికి తీశారు. విషయం తెలుసుకున్న వాకాడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతునికి ముగ్గురు పిల్లలుండగా, ఇద్దరికి ఇటీవలే వివాహమైంది. ఒక 14 ఏళ్ల బాలుడు ఉన్నాడు. గతంలోనే తల్లిని పోగొట్టుకున్న బాలుడు, ఇప్పుడు తండ్రి కూడా మృతి చెందడంతో ఒంటరిగా మిగిలిపోయాడు.

పులికాట్‌లో వేటకు వెళ్లి జాలరి..

తడ: పులికాట్ సరస్సులో చేపల వేటకు వెళ్లిన ఇరకం గ్రామానికి చెందిన జాలరి వల్లిమోడు కత్తిరి (42) శుక్రవారం ప్రమాద వశాత్తు నీటిలోనే మృతి చెందాడు. గ్రామస్తుల సమాచారం మేరకు కొంత కాలంగా వేటకు దూరంగా ఉన్న కత్తిరి శుక్రవారం ఒంటరిగా వేటకెళ్లాడు. పడవ బోల్తా కొట్టడంతో వలలో చిక్కుకుని నీళ్లల్లో మునిగి చనిపోయాడు. దీనిపై మృతుని బంధువులు తడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మోటార్ల వరుస చోరీలు.. పట్టించుకోని పోలీసులు



మోటార్ల చోరీ విషయమై, సీఐ దశరథరామారావుకు ఫిర్యాదు చేస్తున్న రైతులు



చోరీకి గురైన మోటారు బాడీ

గూడూరు: పంట పొలాల్లో ఏర్పాటు చేసిన మోటార్లు వరుసగా చోరీకి గురవుతున్నాయి. ఇప్పటి వరకూ 15 మోటార్లకు పైగానే చోరీకి గురైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై ఇప్పటికే రూరల్ పోలీస్ స్టేషన్‌లో 6 పర్యాయాలు ఫిర్యాదు చేసినా, పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు. రూరల్ సీఐ దశరథరామారావుకు శుక్రవారం మోటార్ల చోరీపై పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గురువారం రాత్రి 1 గంట వరకూ పొలంలోనే ఉన్నప్పటికీ కూడా కావేరి పెంచలరెడ్డికి చెందిన మోటారు చోరీకి గురైందన్నారు. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా పట్టణ సమీపంలోని పొలాల్లో ఏర్పాటు చేసిన మోటార్లను చోరీ చేస్తున్నారని చెప్పారు. ఒక్కో మోటారు రూ.40 వేలకు పైగానే ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం నిండు పొట్ట, ఎన్ను దశలో పైర్లు ఉన్నాయని, కొత్త మోటారు ఏర్పాటు చేసుకునేలోగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చోరీ చేసినవారు జాతీయ రహదారిపై పోటుపాళెం కూడలి ప్రాంతానికి వచ్చే అవకాశముందని అక్కడున్న సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలిస్తే, చోరీకి పాల్పడిన వారిని గుర్తించవచ్చని, ఈవిషయమై పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. బాధిత రైతులు జి.రామచంద్రారెడ్డి, ఎం.యుగంధర్‌రెడ్డి, కే.పెంచలరెడ్డి, ఉదయ్‌కుమార్, భాను సీఐకి తమ సమస్యను విన్నవించుకున్నారు.

కన్వీనర్లు, గృహసారథుల సమావేశం నేడు

వెంకటగిరి రూరల్: పట్టణ, రూరల్ పరిధిలోని జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో శనివారం ఉదయం సమావేశం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ జీ ఢిల్లీబాబు పేర్కొన్నారు. శుక్రవారం నేదురుమల్లి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించనున్న జేసీఎస్ కన్వీనర్లు, గృహసారథులతో నేదురమల్లి నివాసంలో సమావేశం జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చెలికం శంకర్‌రెడ్డి, నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, చిట్టేటి హరికృష్ణ, ధనియాలరాధ తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి

చిల్లకూరు: ద్విచక్రవాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎస్‌ఐ గోపాల్ సూచించారు. మండలంలోని వరగలి క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం ద్విచక్రవాహనచోదకులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా ప్రయాణించడంతో ప్రమాదాలు జరిగినప్పుడు పలువురు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ యాత్ర

నాయుడుపేటటౌన్: ఇంటింటికీ కాంగ్రెస్ యాత్ర పేరిట ఆ పార్టీ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎంపీ డాక్టర్ చింతామోహన్ ఆ పార్టీ నాయకులతో కలసి పలు గ్రామాల్లో పర్యటించారు.

ముత్యాలమ్మ ఆలయానికి రూ.5.26 లక్షల ఆదాయం

చిల్లకూరు తూర్పుకనుపూరులోని ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం జరిగిన వేలం పాటల ద్వారా దేవస్థానానికి రూ.5.26 లక్షల ఆదాయం వచ్చిందని దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీలత తెలిపారు. మార్చి నెలలో జరిగే జాతరను పురస్కరించుకుని తాత్కాలిక దుకాణాల ఏర్పాటు, కొబ్బరి చిప్పల సేకరణ, జాతర అనంతరం ఏడాది పాటు నిర్వహించుకునే దుకాణాలకు వేలం పాటలు నిర్వహించారు. తాత్కాలిక దుకాణాల వేలం పాటల ద్వారా రూ.1.82 లక్షలు ఆదాయం వచ్చిందని, అలాగే జాతర అనంతరం ఏడాది పాటు దుకాణల నిర్వహణ వేలంతో రూ 3.44 లక్షలు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ వేలం పాటల్లో ఆలయ ఈఓ నవీన్‌కుమార్, ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వేమారెడ్డి మురళీమోహన్‌రెడ్డి, మాజీ సభ్యులు దువ్వూరు చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.